క్లుప్తంగా

దసరా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు



అచ్చంపేట రూరల్: పట్టణంలోని అటవీశాఖ కార్యాలయం సమీపంలోని స్మృతివనంలో దసరా, బతుకమ్మ పండుగ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్ అన్నారు. బుధవారం స్మృతివనంలో ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ శ్రీహరిరాజు, కౌన్సిలర్ సోమ్లానాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలు నిర్వహణ సక్రమంగా ఉండేవిధంగా చూడాలని తహసీల్దార్ ప్రమీల అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల పరిశీలనలో భాగంగా రెండోరోజు బుధవారం మండలంలోని ఇంద్రకల్, యాదిరెడ్డిపల్లి, శిర్సవాడ గ్రామాలలో ఆమె పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతలపై ఆరా తీశారు. సూపర్‌వైజర్‌లు శ్రీధర్‌రెడ్డి, సురేందర్ రెడ్డిలు ఉన్నారు.

డీపీఆర్ఓకు జర్నలిస్టుల వినతి

కందనూలు: జిల్లా పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో అర్హత కలిగిన జర్నలిస్టులను నియమించాలని డీపీఆర్ఓకు టీయూడబ్ల్యూజే హెచ్ 143 ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర రావు మాట్లాడుతూ అర్హులైన కెమెరా, వీడియో గ్రాఫర్లను ఎంపిక చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు జిల్లా సంఘం అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్, రాష్ట్ర నాయకులు అబ్దుల్లా ఖాన్, శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



తాడూరు: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మండల కేంద్రంలో జరిగిన అభివృద్ధి పనులు, ప్రజల జీవనవిధానం, స్థితిగతులు వివిధ అంశాలను ఏఎస్ఓల బృందం బుధవారం పరిశీలించారు. ప్రజల్లో ఎలాంటి మార్పులు వచ్చాయి, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, కల్యాణలక్ష్మి, రైతులు సాగుచేస్తున్న పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎస్ఓల బృందం సభ్యులు పంకజ్, వీపీఎస్‌పాల్, ఆకాశ్‌కుమార్, సోహిత్‌మాలిక్, రావుల్‌రంజన్‌లు ఉన్నారు.

మిత్రుడికి ఆర్థికసాయం



కొల్లాపూర్(పెంట్లవెల్లి): మండల కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007–08వ సంవత్సరంలో పూర్వ విద్యార్థి కుర్మయ్య పదోతరగతి పూర్తి చేశాడు. చిన్నప్పుడు తల్లి మృతిచెందగా ఇటీవల తండ్రి కూడా మరణించాడు. దీంతో కుర్మయ్య ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. తోటి స్నేహితులు మిత్రుడి అండగా నిలిచేందుకు ఒకరికొకరు డబ్బులను పోగు చేశారు. దీంతో మొత్తం రూ.20 వేలు జమ అయ్యాయి. బుధవారం స్నేహితుడు కుర్మయ్యకు నగదును అందజేసి ఉదారత్వం చాటుకున్నారు. గ్రామస్తులు వారిని అభినందించారు.

సిద్ధివినాయక ఆలయ నిర్మాణానికి భూమిపూజ



కల్వకుర్తి: పట్టణంలోని విద్యానగర్ కాలనీలో సిద్ధివినాయక ఆలయ నిర్మాణానికి బుధవారం కౌన్సిలర్ ఈశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ గోపాల్ భూమి పూజ చేశారు. అనంతరం ఈ సందర్భంగా హోమం నిర్వహించారు. నిర్మాణ పనులు త్వరగతిన పూర్తిచేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ ఎంపీపీ గోవర్ధన్ పాల్గొన్నారు.

అమ్మా.. ఆశీర్వదించు



పెంట్లవెల్లిలో..



కల్వకుర్తిలో మాట్లాడుతున్న ఆచారి



తాడూరు మండలం గోవిందాయిపల్లిలో



అచ్చంపేట వాసవీకన్యకా పరమేశ్వరీ ఆలయంలో..



కొల్లాపూర్ వరిదేల శమీవృక్షం వద్ద పూజల్లో పాల్గొన్న భక్తులు

కొల్లాపూర్: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాయలంలో అమ్మవారిని శాకాంబరి దేవిగా అలంకరించి ఆర్యవైశ్యులు పూజలు నిర్వహించారు. వరిదేల శమీవృక్షం వద్ద దుర్గాదేవిని లలితాదేవిగా అలంకరించి పూజలు చేశారు.

కల్వకుర్తిరూరల్: సమాజంలోని ప్రతి ఒక్కరు భక్తిభావంతో మెలగాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆచారి అన్నారు. పట్టణంలోని వాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ రమేష్‌బాబు ఆయనను శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటం అందజేశారు.

అచ్చంపేట రూరల్: దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మహాలక్ష్మి దేవిగా దర్శనమిచ్చారు. ఆయా దేవాలయాలు, మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు.

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో ఆయా కూడలీలలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలలో దుర్గాదేవిని మహాలక్ష్మిగా అలంకరించారు. రాత్రి బతుకమ్మలతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఉప్పునుంతల: మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో అమ్మవారిని నాల్గోరోజు మహాలక్ష్మి దేవి రూపంలో కొలిచారు. అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

అమ్రాబాద్: మండల కేంద్రంలోని అమరేశ్వర ఆలయంలో అమ్మవారు మహాకాళిగా దర్శనమిచ్చారు.

బల్మూర్: మండల కేంద్రంలో ధనలక్ష్మి అలంకారంతో అమ్మవారు దర్శనమిచ్చారు.

లింగాల: మండల కేంద్రంలో పలు గ్రామాల్లో అమ్మవారిని మహాలక్ష్మి దేవిగా కొలిచి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించారు.

కొల్లాపూర్(పెంట్లవెల్లి): మండల కేంద్రంలో అమ్మవారిని లలితాదేవీగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం నిర్వహిస్తున్నారు.



ఉప్పునుంతల మండలం కాంసానిపల్లిలో..



అమ్రాబాద్ అమరేశ్వర ఆలయం వద్ద



లింగాలలో..

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉప్పునుంతలలో గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

ఉప్పునుంతల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002–03 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు బుధవారం స్థానిక యశోద ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. స్నేహితులందరూ ఒకచోట చేరి క్షేమ సమాచారం, ప్రస్తుతం ఎక్కడ స్థిరపడ్డారో అడిగి తెలుసుకున్నారు. అప్పటి గురువులు కాశన్న, దామోదర్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, తాహెర్‌అలీ, గోపాల్ రెడ్డి, మైనోద్దీన్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పాఠశాలకు రూ. 16 వేలు విలువ చేసే బీరువాను వితరణ చేశారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, కాశన్న, రాఘవేందర్, శంకర్‌గౌడ్, సుధాకర్, మల్లయ్య, అర్జున్, మమత, స్వాతి, నర్మద, సుప్రియ తదతరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కొల్లాపూర్: పట్టణంలోని అంబేడ్కర్ కాలనీలో ఇటీవల ఒకే రోజు తండ్రీ, కొడుకులు కర్నె కురుమయ్య, శివయ్యలు మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కట్టా శ్రీనివాసులు ముదిరాజ్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో అంజి, ప్రభాకర్, చింటు, పాష తదితరులున్నారు.

వెల్దండ: మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన దొబ్బల రవి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్నా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా ఎంపీటీసీ సభ్యులు మోతీలాల్‌నాయక్, సంజీవ్‌కుమార్‌యాదవ్, పర్వత్‌రెడ్డిలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సాధారణ కాన్పులు



పెద్దకొత్తపల్లి: ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సాధారణ కాన్పులకు ప్రాధాన్యం ఇస్తారని జిల్లా ఉపవైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటదాసు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని రికార్డులను, ఔషధాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్‌రావుకు నివాళి

కొల్లాపూర్: నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొత్తా వెంకటేశ్వర్‌రావు 21వ వర్ధంతిని పట్టణంలోని శ్రీవాణి విద్యానిలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిత్రపటానికి ఇందిరాగాంధీ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు రంగినేని జగదీశ్వరుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు దుస్తులు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో న్యాయవాది మధుసూదన్ రావు, నాయకులు మెయిదీనవాజ్, జూపల్లి నాగేంద్రం, వెంకటస్వామి, జుబేర్ తదితరులున్నారు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా



వంగూరు: అచ్చంపేట ఎమ్మెల్యేగా మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గువ్వల బాల్‌రాజ్ అన్నారు. బుధవారం మండలంలోని మిట్టసదగోడు, కోనాపూర్, రంగాపూర్, జాజాల గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ మంద రాజేందర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు హమీద్, సీనియర్ నాయకులు గణేష్‌రావు, ఆనంద్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నిస్థానాల్లో డీఎస్పీ పోటీ

చారకొండ: రానున్న ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని కల్వకుర్తి డీఎస్పీ అభ్యర్థి వంకేశ్వరం రమేష్ అన్నారు. మండలంలోని జేపల్లి గ్రామానికి చెందిన వంకేశ్వరం రమేష్‌ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం మండల కేంద్రానికి బుధవారం విచ్చేయడంతో ఆ పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకులతో సమావేశం నిర్వహించారు. పూలే, అంబేడ్కర్, కాన్షీరాం ఆశయాలు డీఎస్పీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, నాగార్జున, మల్లేష్, కొండల్, విజయ్, రాజు, వెంకటేష్, బలరాం తదితరులు ఉన్నారు.

మండల కమిటీ ఎన్నిక

కల్వకుర్తిరూరల్: మండల కేంద్రంలోని శివజ్యోతినగర్‌లో బుడగజంగం హక్కుల రిజర్వేషన్ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లింగస్వామి ఆధ్వర్యంలో బుధవారం బుడగజంగం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాయికల్, ఉపాధ్యక్షుడిగా శంకర్‌యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా సైదులు, కోశాధికారిగా యాదగిరిలు ఎన్నికయ్యారు. శివ, హనుమంతు పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల

కొల్లాపూర్(కోడేరు): హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ఎదుట వచ్చేనెల 5న నిర్వహించే మాదిగ యుద్ధభేరికి సంబంధించిన కరపత్రాలను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరపాగ చంద్రబాబు, పార్లమెంట్ ఇన్‌చార్జ్ బంగారి ఉస్సేన్‌లు విడుదల చేశారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

సారా స్వాధీనం

మన్ననూర్: ఎన్నికల నేపథ్యంలో దుర్వాసుల చెరువు కొమ్ము లింగమయ్య చెక్‌పోస్టు వద్ద పోలీసుల తనిఖీలు నిర్వహించారు. బుధవారం ఫరహాబాద్‌కు చెందిన తోకల లింగయ్య 10 లీటర్ల నాటుసారా ఆటోలో మన్ననూర్ వైపుకు తరలిస్తుండగా పోలీసుకు పట్టుబడ్డాడని ఎస్ఐ వీరబాబు తెలిపారు. . సారాను స్వాధీనం చేసుకొని కేసున మోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

బల్మూర్: మండల కేంద్రం సమీపంలోని రహదారిపై బుధవారం ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. మండలంలోని నర్సాయపల్లికి చెందిన పాండునాయక్ తన బైక్‌పై 15 బాటిళ్లలో సారాను తరలిస్తునట్లు గుర్తించారు. వ్యక్తినుంచి 37 లీటర్ల సారా, బైక్‌ను స్వాధీనం చేసుకునట్లు పోలీసులు తెలిపారు. పాండునాయక్‌పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐలు బాలరాజు, సతీష్‌కుమార్ తెలిపారు.

ఎనిమిది లీటర్ల మద్యం..

అచ్చంపేట రూరల్: మండలంలోని సిద్దాపూర్ సమీపంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఆటోలో అక్రమంగా తరలిస్తున్న ఎనిమిది లీటర్ల మద్యాన్ని పట్టుకునట్లు సిద్దాపూర్ ఎస్ఐ శేఖర్‌గౌడ్ తెలిపారు. సిద్దాపూర్‌కు చెందిన బాబా అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

‘బీఆర్ఎస్‌కు కాలం చెల్లింది’

మన్ననూర్: మైనార్టీ వ్యతిరేకి సీఎం కేసీఆర్‌ని మండల కోఆప్షన్ సభ్యుడు ఎంఏ రహీం, జిల్లా నాయకుడు గెలువయ్య ఆరోపించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కామారెడ్డి అసెంబ్లీ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మైనార్టీ సీనియర్ నాయకుడు షబ్బీర్ అలీ బరిలో ఉన్నారని మైనార్టీల ఉనికి ఉండకూడదని కుట్రతోనే సీఎం కేసీఆర్ ఆ నియోజక వర్గం నుంచి కూడా పోటీ చేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కు రాష్ట్రంలో కాలం చెల్లిందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజార్టీ సాధించి అధికారంలోకి రావడం ఖాయం అని జోస్యం చెప్పారు. సమావేశంలో ఎంపీటీసీ శ్రీనువాసులు నాయకులు శివాజీ, రెహమాన్ పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లపై అవగాహన

నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని నల్లవెల్లి రైతు వేదికలో పత్తి కొనుగోళ్లపై ఏఓ నర్మద అవగాహన కల్పించారు. దళారులకు అమ్మి మోసపోవొద్దని సూచించారు. కార్యక్రమంలో ఎం రవికుమార్, జహంగీర్, ఏఈఓ హీనపిరదోస్, రైతులు పాల్గొన్నారు.

కళాశాలలో బతుకమ్మ సంబురాలు



అమ్రాబాద్ ప్రభుత్వ కళాశాలలో..

అమ్రాబాద్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ సుధారాణి ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది, బోధనేతర సిబ్బంది బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ప్రకృతిలో సహజంగా లభించే తంగేడు, జిల్లేడు, గునుగు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి అలంకరించారు. పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

కొల్లాపూర్(కోడేరు): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను విద్యార్థులు, అధ్యాపకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. బతుకమ్మను అందంగా వివిధ రకాల పూలతో పేర్చి విద్యార్థులు బొడ్డెమ్మలు ఆడారు. అనంరతం చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బల్లారి శేఖర్, అధ్యాపకులు శ్రీధర్, నాగేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర సంక్షేమ పథకాలు ఆదర్శం



వెల్దండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ: దేశంలోనే తెలంగాణ సంక్షేమ పథకాలు ఆదర్శం నిలిచాయని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, కల్వకుర్తి ఎన్నికల ఇన్‌చార్జ్ గోలి శ్రీనివాస్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఏవీఆర్ గార్డెన్‌లో మండల అధ్యక్షుడు భూపతిరెడ్డి అధ్యక్షతన మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలను చూసి దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు అమలు చేయాలని కోరుతున్నారని వివరించారు. రాబోయే ఎన్నికల్లో మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేసేందుకు సైనికులా పనిచేయాలన్నారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అంతకుముందు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ, జెడ్పీటీసీ విజితారెడ్డి, మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం, మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, జయప్రకాష్, భాస్కర్‌రావు, బాలమీయ్య, వెంకటయ్యగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

కల్వకుర్తి: పట్టణంలో ఎన్నికల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, జనార్ధన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

లింగాల: మండలంలో పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయించాలని ఎంపీపీ లింగమ్మ సంబంధించి అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. బుధవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పూర్తి స్థాయిలో హాజరు కాక పోవడంతో సమస్యలపై చర్చలు అంతగా కొనసాగలేదు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి తీర్మానాలను ఆమోదించలేదు. సమావేశంలో వైస్ ఎంపీపీ నారాయణగౌడ్, ఎంపీడీఓ గీతాంజలి, ఎంపీటీసీలు, ఏఓ నాగార్జున రెడ్డి, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

కొల్లాపూర్: పాన్‌గల్ మండలం బండపల్లి గ్రామానికి చెందిన పలువురు బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు సమక్షంలో పట్టణంలోని పార్టీ కార్యాలయంలో చేరారు. పార్టీలో చేరిన వారికి సుధాకర్‌రావు కండువాలు కప్పారు. కార్యక్రమంలో రోజారమణి, అన్వేష్, శేఖర్‌గౌడ్, శ్రీనివాస్ యాదవ్, కల్పనా రెడ్డి తదితరులున్నారు.

వెల్దండ: మండలంలోని కుప్పగండ్ల, గొల్లోనిపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండల కేంద్రంలో కల్వకుర్తి బీజేపీ అభ్యర్థి ఆచారి సమక్షంలో చేరారు.పార్టీలో చేరిన వారు మాజీ ఉపసర్పంచ్ యాదయ్యా జంగయ్యా, ఈదన్న, యాదయ్యా, శ్రీధర్, వెంకటేష్, రాజు, మల్లేష్, అంజయ్యా, యాదయ్యా, యాదగిరి, బీజేపీనాయకులు శేఖర్ రెడ్డి, పరమేష్‌గౌడు, జంగయ్య ఉన్నారు.

పత్తి కొనుగోలుకు బయోమెట్రిక్ తప్పనిసరి

బిజినేపల్లి: వానాకాలంలో రైతులు సాగుచేసిన పత్తి పంట కొనుగోలు కోసం ఇకమీదట బయోమెట్రిక్ విధానంతో కొనుగోలు చేస్తామని వ్యవసాయాధికారి నీతి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సీసీఐలో పత్తికి మద్దతు ధర రూ.7020 పొందాలంటే రైతులు ఆధార్‌కార్డుతో పాటు వేలి ముద్రలు వేయాలని కోరారు. ముందుగా సీసీఐ కేంద్రాల వద్ద బయోమెట్రిక్ తీసుకున్నాక పత్తి కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని పెద్దముద్దునూరు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో మిద్దె కురుమయ్య, సంగనమోని కాశన్న, సుధాకర్, సలేశ్వరం, చిన్నారెడ్డి, సాదిక్, సలీం, ఎండి కరీం, సుధాకర్‌యాదవ్, చందటికేశవులు, చందమోని బాలస్వామి, వడ్ల మధు, బాలస్వామిచారి, లింగస్వామితోపాటు మరో 15 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

కొల్లాపూర్(పెంట్లవెల్లి): కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి విజయం ఖాయమని మండల యూత్ ప్రెసిడెంట్ రమణ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 40 ఏళ్లో జరగని అభివృద్ధి ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘటన ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో శేఖర్, యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి

కాంగ్రెస్‌తోనే జనరంజక పాలన



కల్వకుర్తిరూరల్: కాంగ్రెస్‌తోనే వస్తేనే జనరంజక పాలన సాధ్యమని కల్వకుర్తి నియోజకవర్గ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రఘుపతిపేట, లింగసానిపల్లిలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలపై గ్రామస్తులకు ఆయన అవగాహన కల్పించారు. అనంతరం కసిరెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు.

అచ్చంపేట రూరల్: మండలంలోని గుంపన్‌పల్లిలో బీఆర్ఎస్ పార్టీ నుంచి 100 మంది కార్యకర్తలు అంకిరోనిపల్లికి చెందిన కార్యకర్తలు డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

ఉప్పునుంతల: మండలంలోని జప్తీ సదగోడు, తిర్మలాపూర్ గ్రామాలకు చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో చేరారు.

తెలకపల్లి: తెలకపల్లి: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. ఈసందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, సర్పంచ్ భాస్కర్‌గౌడ్, రాంరెడ్డిపల్లి సర్పంచ్ మామిడాళ్ల లావణ్య, బండపల్లి సర్పంచ్ స్రవంతి, సుకజీవన్‌రెడ్డి, సీనియర్ నాయకులు పర్వత్‌రెడ్డి ఉన్నారు. వీరితోపాటు మరో 80 మంది కాంగ్రెస్‌తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా వట్టిపల్లి తండాలో సర్పంచ్ అంజనమ్మ, బద్దెనాయక్, వార్డుమెంబర్లు, గిరిజనులు, మహిళలు నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిరాజేష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

కొల్లాపూర్(కోడేరు): మండలంలోని సింగాయిపల్లికి చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు భాస్కరాచారి, మరో 20మంది బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బీఎస్పీలోకి..

కల్వకుర్తిరూరల్: మండలంలోని జిల్లెలలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు పార్టీ మండల ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌యాదవ్ సమక్షంలో బీఎస్పీలో చేరారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. బీఎస్పీతోనే సామాజిక న్యాయం కలుగుతుందన్నారు. నాయకులు, తదితరుల పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామసభలు

తాడూరు: మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో ఉపాధిహామీ ద్వార 2022–23 సంవత్సరంలో చేసిన పనులకుగాను సామాజిక తనిఖీల బృందం ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. బుధవారం మండలంలోని అంతారం, ఇంద్రకల్ గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేశారు. ఏడాదికాలంలో జరిగిన పనులకు సంబంధించిన రికార్డులతో పాటు క్షేత్రస్థాయిలో జరిగే పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రసహాయకులు ఉన్నారు.